### ఎమ్మెల్యే బీరం సమక్షంలో

## భారీగాచేరి కలు



మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీరం ఆధ్వర్యంలో చేరుతున్న కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 11: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బీరం సమక్షంలో భారీగా కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయించాలని ఆయన కోరారు. పెద్దకొత్తపల్లి మండలంలో గతంలో ఉన్న నాయకులు అభివృద్ధిని విస్మరించారని నేడు నేను మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు బాచారం ఐ లెవెల్ కెనాల్‌తను మంజూరు చేయించానని ఆయన గుర్తు చేశారు. దీంతోపాటు గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులను చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు తెలపాలని ఆయన కోరారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీల కతీతంగా అందరికీ ప్రభుత్వం ద్వారా అందించే సహాయాన్ని అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బెటరి నాగరాజు, నరసింహ, వెంకటయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యే పరామర్శ**

పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో పదో తరగతి చదువుతున్న వాలీబాల్ ప్లేయర్ చింది శివ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకుడు గౌరారం వెంకట్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో శివ మృతి చెందడం బాధాకరమని, కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటస్వామి, గ్రామ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాము యాదవ్, గిరిప్రసాద్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించాలి

**• బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు రంగినేని అభిలాష్‌రావు**



రేమద్దులలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేస్తున్న రంగినేని అభిలాశ్‌రావు తదితరులు

పాన్‌గల్, నవంబర్11: కారు గుర్తుకు ఓటేసి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాశ్‌రావు, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రేమద్దుల, శాగాపూర్ గ్రామాల్లో వారు పర్యటించి ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా గడపగడపకు వెళ్లి సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కాంగ్రెస్‌ను నమ్మితే గోస తప్పదని, ఆలోచించి ఓట్లేయాలని కోరారు. అనంతరం నాయకులు, కార్యకర్త సమావేశం నిర్వహించారు. అందరూ సమిష్టి గా పనిచేసి బీరం హర్షవర్ధన్‌రెడ్డి కబుుషి చేయాలని కోరారు. అదేవిధంగా శాగాపూర్ గ్రామంలో సర్పంచ్ మౌనిక ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేసి కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ వెంటకయ్య నాయుడు, మాజీ జెడ్పీటీసీ రాంమ్మూర్తి నాయుడు, ఎంపీటీసీ కర్ణాకర్‌రెడ్డి, నాయకులు తిరుపతయ్య, రంగాపూర్ శివారెడ్డి, కతాల్, యాదగిరిచారి, ప్రసాద్‌రెడ్డి, తిరుపతియాదవ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన

**• గూడెంలో ఎన్నికల ప్రచారం**



బెక్కెం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీరం విజయమ్మ

చిన్నంబావి, నవంబర్ 11: బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన జరుగుతుందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సతీమణి బీరం విజయమ్మ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని గూడెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించాక సీఎం కేసీఆర్ సారథ్యంలో పదేళ్లలోనే వందేళ్ల అభివృద్ధి చేసి చూపించారని, అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. దేశంలోనే నేడు నంబర్ వన్ రాష్ట్రంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి సహకారంతో కొల్లాపూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని, రాబోయే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకొని, మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, దారాసింగ్, వెంకట్‌రెడ్డి, చిన్నారెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, గోపాల్‌నాయుడు తదితరులు ఉన్నారు.

## మండుతున్న పటాకులు, బంతిపూల ధరలు



కొల్లాపూర్ మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా బంతిపూలు



కొల్లాపూర్‌లో దుకాణం వద్ద విక్రయానికి ఉంచిన పటాకులు

కొల్లాపూర్, నవంబర్ 11: ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకోనున్న దీపావళి పండుగ రోజున పిల్లలు పెద్దలు సైతం కాల్చే పటాకులు, ఇంటి గుమ్మాలకు మామిడి ఆకు, బంతిపూలతో అంకరించుకునే సాంప్రదాయం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈమారు మార్కెట్లో పటాకులు, బంతిపూల ధరలు మండుతున్నాయి. నెల రోజులుగా వర్షాభావ కారణంగా రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో సాగు చేసుకున్న బంతిపూలు దిగుబడి లేకపోవడంతో పూల ధరలు రెట్టింపుగా పెరిగాయి. కొల్లాపూర్ మార్కెట్‌లో కిలో బంతి పూల ధర రూ.వందకు పైగా వ్యాపారులు విక్రయిస్తున్నారు. పట్టణానికి చెందిన కొందరు పూల వ్యాపారులు రాయలసీమలోని కర్నూల్ నుంచి దిగుమతి చేసుకొని పూలను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే టపాసుల ధరలు కూడా రెట్టింపయ్యాయని పలువురు అంటున్నారు. కొల్లాపూర్ పట్టణంలో పలుచోట్ల పటాకుల దుకాణాలు రోడ్ల వెంట వెలిశాయి. అనుమతులు ఉన్నాయో లేదో తెలియడం లేదు. అలాగే తమ ఇళ్లలో ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం నోములు వ్రతాలు జరుపుకుంటారు. వీటి సామగ్రి ధరలకు రెక్కలొచ్చాయని పలువురు అంటున్నారు.

## ఎన్నికల ఫిర్యాదులకు అవకాశం

కొల్లాపూర్,నవంబర్ 11: నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట 82 అసెంబ్లీ, కొల్లాపూర్ అసెంబ్లీ 85 నియోజకవర్గాలకు అభ్యర్థులకు సంబందించి ఫిర్యాదులు ఉంటే నేరుగా కానీ, ఫోన్లో అయినా ఫిర్యాదు చేయవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన జనరల్ అబ్జర్వర్ సతీష్‌కుమార్(ఐఏఎస్) శనివారం ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఉల్లంఘనలు, ఫిర్యాదులు స్వయంగా స్వీకరించడానికి కొల్లాపూర్‌లో ఫిర్యాదులపై ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రభుత్వ పని దినాల్లో అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే సెల్ నంబర్ 89770 61895 కు కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

## వీపీఎల్ -3 క్రికెట్ టోర్నీ ప్రారంభం

వీపనగండ్ల, నవంబర్11: దీపావళిని పురస్కరించుకొని మండల కేంద్రంలో వీపీఎల్–3 క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక సర్పంచు నరసింహా రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ముంత మల్లయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఏడాదిలాగే (వీపనగండ్ల ప్రీమియం లీగ్) వీపీఎల్–3 క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ సాయిబాబా, వార్డు మెంబర్ నారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, దాస్, గోపి, శేఖర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పాటుపడతాం

రాజాపూర్, నవంబర్ 11 : బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే నే ప్రజా సంక్షేమం బాగుంటుందని, ప్రజల కోసం పాటుపడుతుందని ఎంపీటీసీ అభిమన్యురెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాన్‌చెరువుతండాకు చెందిన పది మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు అభిమన్యురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు నేరు గా అందుకున్నారని తెలిపారు. మన బతుకులు మార్చిన గులాబీ పార్టీకి ప్రతిఒక్కరూ మద్దతుగా నిలిచి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు.

## వైభవంగా గంధోత్సవం

జడ్చర్లటౌన్, నవంబర్ 11 : జడ్చర్ల పట్టణ శివారులోని పెద్దగుట్ట వెను క ఉన్న హజ్రత్ సయ్యద్ హలీంషా సాహెబ్ ఖాద్రీ, హజ్రత్ సయ్యద్ కలీంషా సాహెబ్ ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యా యి. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గాను విద్యుత్తు దీపాలతో ము స్తాబు చేశారు. శనివారం సాయంత్రం వైభవంగా గంధోత్సవ కార్యక్రమా న్ని నిర్వహించారు. స్థానిక మదీనకాలనీ, పాత బజార్ ప్రాంతాల నుంచి మేళతాళాలతో గంధోత్సవ ఊరేగింపు ప్రారంభమై హజ్రత్ హలీంషా, కలీంషా దర్గాకు చేరుకున్నది. అనంతరం ప్రత్యేక ప్రార్థనలతో దర్గాలో గంధోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం దర్గాలో దీపారాధనత్సోవం, ఖవ్వాలి, సోమవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీకలు గ్యార్వీ వేడుకలు

బాలానగర్, నవంబర్ 11 : గ్యార్వీ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ మండల అధ్యక్షుడు బాలునాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో దర్గాలో ముస్లింలు నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.